విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమ గోదావరి

మానవ సేవే మాధవసేవ

విశాలాంధ్ర-గణపవరం: మానవ సేవే మాధవసేవ అనే నినాదంతో ప్రతి ఒక్కరికి ఎంతో కొంత సేవ చేసే గుణం కలిగి ఉండాలని లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ కాళ్ళకూరి సత్యనారాయణమూర్తి అన్నారు. శనివారం గణపవరం లయన్స్ క్లబ్ సభ్యులచే మదర్ థెరిస్సా113 జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపవరం ప్రభుత్వ హాస్పిటల్ లో, డాక్టర్ రమాదేవి హాస్పిటల్ వద్ద రోగులకు బత్తాయి పండ్లు, బ్రేడ్, పాలపాకెట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నాయకులు కాకర్ల వినాయక్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రావూరి నాగరాజు, చవ్వ రవికుమార్, అబ్దుల్ గపుర్ , కె విశారద, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-భీమవరం టౌన్: ప్రభుత్వం అమలు చేస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 24వ వార్డులో రూ 90 లక్షల నిధులతో నిర్మించిన వైయస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా వేగవంతంగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణం సుమారు 9 వార్డుల ప్రజలకు వైద్య సేవలు మరింత అందుబాటులో ఉంటాయన్నారు. 60 రకాల రక్త పరీక్షలు ఈ కేంద్రంలో నిర్వహిస్తారన్నారు. ఓపీ సేవలతో పాటుగా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు, క్షయ, లెప్రసీ ,ఎయిడ్స్ కు వైద్య సేవలు ఈ కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రతిరోజు ఈ కేంద్రం నడుస్తుందని ఆయన పేర్కొన్నారు.

యువప్రభం 'జనం'

విశాలాంధ్ర-ముసునూరు: యువగళంపాదయాత్రలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గ్రామ గ్రామనా జన నీరాజనాలు అందుకుంటూ, ప్రజలు సమస్యలు తెలుసుకుంటూ, 195వ రోజు శనివారం ముసునూరు మండలంలోని సింహాద్రిపురం గ్రామంలోకి చేరుకోగా, మహిళలు పెద్దఎత్తున గజమాలతో స్వాగతం పలికారు. నేలపాటివారికుంట వద్దకు 2600 కిలోమీటరు మైలురాయిని దాటిన సందర్భంగా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దే రఘు బాబు ఏర్పాటు చేసిన శిలఫలకాన్ని ఆవిష్కరించారు. వేంపాడు కాలువ వద్ద చెక్కపల్లి గ్రామ రైతులు గజమాలతో సత్కరించారు. అలాగే రాష్ట్ర సగర సంఘం నాయకుల ఆధ్వర్యంలో సంఘం సభ్యులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ నారా లోకేష్‌కు వినతపత్రం అందించారు. అనంతరం బోర్డుబల్ల వద్ద మానం వంశీ తోడ్పాటుతో వేల్పుచర్ల గ్రామ మహిళలకు కుట్టుమిషన్లను లోకేష్ చేతులమీదుగా అందజేశారు.

మదర్ థెరిస్సాకు నివాళి

విశాలాంధ్ర-భీమవరం: మదర్ థెరిస్సా అభాగ్యులకు అందించిన సేవలు వెలకట్టలేనివని ఆమె స్ఫూర్తితో విద్యార్థులు సమాజానికి సేవలందించాలని డీఎన్నార్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్. శాంతకుమారి అన్నారు. శనివారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో మదర్ థెరిస్సా 113 జయంతి ఘనంగా నిర్వహించి ఆమెకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మదర్ థెరిస్సా త్యాగనిరతి, సేవా తత్వం కలకాలం నిలిచి ఉంటాయని కొనియాడారు. కార్యక్రమంలో అద్యాపకులు డాక్టర్ కె.గౌతంకుమార్, డాక్టర్ ఎ.వీరయ్య, చెల్లబోయిన రంగారావు, టి.చిట్టిబాబు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పన ఘనత వైసీపీదే

విశాలాంధ్ర-ముదినేపల్లి: ప్రజల మౌలిక సదుపాయాలు తీర్చిన ఘనత వైసీపీదేనని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు పేర్కొన్నారు. మండలంలోని చిగురుకోటలో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైవ్ నిర్మాణం పనులు ఎమ్మెల్యే ప్రారంభించారు. పార్టీలకు అతీతంగా పూర్తిస్థాయిలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలన్నారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ రాచూరి రాధ, ఎంపీటీసీ పేరం నాగలక్ష్మి, కో-ఆప్షన్ సభ్యులు ఎస్కె అల్లాబక్షు, నాయకులు కోమటి విష్ణువర్ధన్, సాక్షి సాయి, వార్డు సభ్యులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే పురుడు పోసుకోవాలి

విశాలాంధ్ర-గణపవరం: ప్రతి ఒక్క గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో పురుడు పోసుకుని, ప్రభుత్వం అందించే ఆరోగ్యశ్రీలో అన్ని రకాల వసతులు అందుకోవాలని గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పీ సంతోష్ నాయుడు, వి కిరణ్మయి అన్నారు. శనివారం పీహెచ్‌సీలో గణపవరం మండలం సరిపల్లి గ్రామానికి చెందిన రెడ్డి పెద్దింట్లు సాధారణ డెలివరీ అయినట్లు తెలిపారు. ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చింది. పుట్టిన 24 గంటల్లో జనన సర్టిఫికెట్ అందిస్తామన్నారు. డాక్టర్ పి కిరణ్ మై స్టాఫ్‌నర్స్ శిరోమణి డెలివరీ చేసినట్లు తెలిపారు. సీహెచ్ఓ జే విల్సన్ బాబు, వైద్య ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.
ఈ వార్త ను ఫోటోతో పెట్టగలరు. ఈ పేపర్

ఉచిత మెడికల్ క్యాంప్‌లో 75 మందికి వైద్య సేవలు

విశాలాంధ్ర-గణపవరం: మదర్ థెరిస్సా 113వ జయంతి సందర్భంగా శనివారం గణపవరం మండల కాశిపాడులో ఆరోగ్య ఉప కేంద్రం వద్ద పిఎంపి అసోసియేషన్, క్షత్రియ సేవా సమితి ఆర్థిక సహకారంతో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. క్యాంపునకు తణుకు భాను హాస్పటల్ డాక్టర్ సంకు జీవన్ రవితేజ పేషెంట్లను పరీక్షించి అవసరమైన వారికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. 75 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ కోట నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు జంపన పద్మావతి, రమేష్ రాజు, ఏ ఆర్ కె పరమేశ్వర్లు, ఆరోగ్య సహాయకుడు నామాల రాజు, పిహెచ్‌సి మూర్తి, కే సత్యనారాయణ, సీహెచ్ సిల్విస్టర్ రాజు, బాలరాజు, వేగేశ్న సర్పరాజు, సొసైటీ సీఈవో ఐ.రామకృష్ణ రాజు పాల్గొన్నారు.

జిమ్, అతిథి గృహం ప్రారంభం

విశాలాంధ్ర-ఏలూరు: ఆఫీసర్స్ క్లబ్‌లో నూతనంగా నిర్మించిన జిమ్నాజియంను శనివారం జిల్లా కలెక్టర్ వై ప్రసన్న వెంకటేష్ ప్రారంభించారు. ఆయన సతీమణి డా.మానస, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, డీఆర్వో ఏవీఎస్ఎస్ మూర్తి, ఏలూరు ఆర్డీఓ కే పెంచల కిషోర్, ఆఫీసర్స్ క్లబ్ సెక్రటరీ ఎంవీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఈ జిమ్నాజియంలో డంబెల్స్ మొదలు ట్రెడ్ మిల్స్ వరకు వివిధ వ్యాయామ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. రోజూ వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటామని కలెక్టర్ తెలిపారు. పనిఒత్తిడి నుంచి ఉపసమనం పొందేందుకు ఇది ఎంతో అవసరమన్నారు. అనుభవం కలిగిన కోచ్‌ల ఆధ్వర్యంలో తర్ఫీదు ఇస్తామన్నారు. ఈ సందర్భంగా జిమ్నాజియం నిర్మించిన ఏస్ఎల్‌వి కన్‌స్ట్రక్షన్స్ పి. శ్రీనివాసరాజును కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అభినందించారు.

అతిథి గృహం ప్రారంభం

ఏలూరు జిల్లా కలెక్టరేట్ సమీపంలో గిరిజన భవన్ ప్రక్కన నూతనంగా నిర్మించిన జిల్లా అతిథి గృహాన్ని శనివారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసిన కలెక్టర్ దంపతులు వై ప్రసన్న వెంకటేష్, మానస పూజా కార్యక్రమం నిర్వహించారు. నూతన భవన నిర్మాణానికి నిధులు సమకూర్చిన జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ సభ్యులను కలెక్టర్ అభినందించారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి, వైస్ ప్రెసిడెంట్ బి. రామ్మోహన్ రావు, సెక్రటరీ కాకి సూరిబాబు, ట్రెజరర్ శ్రీనివాసరావు, డి. జయప్రకాష్, ఈ భవనాన్ని నిర్మించిన ఎస్ ఎల్ వి కన్ స్ట్రక్షన్ పి. శ్రీనివాసరాజు లను జిల్లా కలెక్టర్ శాలువతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం జిల్లా అతిధిగృహ నిర్మాణానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, ను జిల్లా అధికారుల పక్షాన జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎస్ఎస్ మూర్తి , ఏలూరు ఆర్డిఓ కె. పెంచల కిషోర్ తదితర అధికారులు శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కలెక్టర్ సతీమణి డా. మానస, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, డిఆర్వో ఎవిఎస్ఎస్ మూర్తి, ఏలూరు ఆర్డిఓ కె. పెంచల కిషోర్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి, వైస్ ప్రెసిడెంట్ బి. రామ్మోహన్ రావు, సెక్రటరీ కాకి సూరిబాబు, ట్రెజరర్ శ్రీనివాసరావు, డి. జయప్రకాష్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో మంచి ఫలితాలు

విశాలాంధ్ర-భీమవరం: స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి శనివారం రెవెన్యూ, విద్యా, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, సచివాలయం సిబ్బందితో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మానవ అభివృద్ధిని సూచించే అంశాలలో విద్యా, వైద్యం కీలక పాత్ర పోషిస్తాయని ఆమె అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు తప్పనిసరిగా విద్యనభ్యసించాలని ఆమె అన్నారు. ఆగస్టు 28 నుంచి ఇంటింటికి సర్వే చేసి రక్తహీనత కలిగిన మహిళలు, గర్భిణీలు, బాలింతలను, కౌమార దశలో ఉన్న బాలికలు, పిల్లలను గుర్తించి వారికి వెంటనే చికిత్స ప్రారంభించాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో రక్తహీనత కలిగిన వారి వివరాలు డిస్ ప్లే చేయాలని ఆమె తెలిపారు. పెరుగుదలలో లోపం ఉన్న పిల్లలు, రక్తహీనత కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చడం వల్ల జగనన్న గోరుముద్ద పథకం ద్వారా రాగి జావా, చిక్కి, గుడ్డు పిల్లల రోజు వారి ఆహారంలో తప్పనిసరి చేయడంతో పిల్లలకు పౌష్టికాహారం అందుతుందని ఆమె అన్నారు. చైల్డ్ వెల్ఫేర్, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఒక ఫార్మేట్ ని విడుదల చేసి ప్రతి నెల ప్రోగ్రెస్ ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుందని ఆమె తెలిపారు. ప్రతి సచివాలయంలో ఫ్యామిలీ ఫిజికల్ క్యాంపెయిన్ జరిగేటప్పుడు వారి పరిధిలో ఉన్న ఎనీమియా పేషెంట్లను వారి తల్లిదండ్రులను డాక్టర్ దగ్గరికి తీసుకుని వెళ్లి కౌన్సెలింగ్ ఇప్పించి వారికి అవగాహన కల్పించాలన్నారు. గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో లో ప్రతి సచివాలయం నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలన్నారు. సోమవారం నుండి వారం రోజులపాటు జీఈఆర్ సర్వే జరుగుతుందని ప్రతి ఒక్కరు ఒక ఛాలెంజింగ్ టాస్క్‌గా తీసుకొని 18 సంవత్సరాలలోపు పిల్లలను తప్పనిసరిగా విద్యను అభ్యసించే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి స్కూళ్లలో చేర్చాలన్నారు. పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్యలు ఉండవని ప్రజలకు హెల్త్ ఎడ్యుకేషన్ చేసి అవగాహన కల్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి అధికారి డి. మహేశ్వరరావు, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రకు సీపీఐ నేతల సంఘీభావం

విశాలాంధ్ర-నూజివీడు: రెండు రోజులుగా నూజివీడు నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహిస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను శనివారం పోతిరెడ్డి పల్లెలో సీపీఐ నాయకులు కలిసి సంఘీభావం తెలియజేశారు. నూజివీడు ప్రాంతంలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో ప్రారంభించి నప్పటికీ వైసీపీ ప్రభుత్వం దానిని పక్కనపెట్టిందని, మెట్ట ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ ప్రాజెక్టుని భవిష్యత్తులో టీడీపీ ప్రాధాన్యత ఇచ్చి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసేందుకు పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు. నూజివీడు నియోజకవర్గంలో పేద ప్రజల సాగులో ఉన్న పదివేల ఎకరాల అటవీ, ఇతర బంజర భూముల సాగు చేసుకుంటున్న సాగుదారులకు సాగు హక్కులు కల్పించేందుకు టీడీపీ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. నూజివీడు పట్టణంలో గత ప్రభుత్వ కాలంలో నిర్మించిన టిడ్కో ఇళ్ళను ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిందని వాటి నిర్మాణం పట్టించుకోకపోవడం వల్ల భవనాలు పూర్తిగా దెబ్బ తింటున్నాయని టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి వాటిని పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సీపీఐ సీనియర్ నాయకులు, కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ కొమ్మన నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని రామారావు, నియోజకవర్గ పార్టీ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు, రైతు నాయకులు అక్కినేని వరప్రకాశరావు, సీపీఐ నూజివీడు పట్టణ కార్యదర్శి చాట్ల పుల్లారావు, పోతిరెడ్డిపల్లి గ్రామ సీపీఐ కార్యదర్శి మధుపల్లి నాగేంద్రరావు పాల్గొన్నారు. చింతలపూడి ప్రాజెక్టు పట్ల తనకు అవగాహన ఉందని తక్షణం ఆ ప్రాజెక్టు పూర్తికి టీడీపీ కట్టుబడి ఉంటుందని లోకేష్ తెలియజేశారు. అటవీ బంజరు భూముల సాగుదారుల హక్కుల పరిరక్షణ విషయమై రానున్న తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పరిశీలన చేస్తుందన్నారు.

సకుమళ్లకు డాక్టరేట్

విశాలాంధ్ర-భీమవరం: డాక్టర్ సీఎస్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సకుమళ్ల సత్యనారాయణ ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.వి.డి.ప్రసాద్ రెడ్డి చేతులు మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విశాఖ నుంచి భీమవరం మీడియాతో మాట్లాడుతూ ప్రొఫెసర్ సుదర్శన్ రావు పర్యవేక్షణలో ఆక్వా రైతుల సమస్యలపై తాను చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ అందుకున్నట్లు తెలిపారు. కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ డాక్టర్ చీదే సత్యనారాయణ, యూనివర్సిటీ అధ్యాపకులు పాల్గొన్నారు.

థెరిస్సా ఆశయసాధనతో ముందుకు: జేసీ

విశాలాంధ్ర-ఏలూరు: మదర్ థెరిస్సా ఆశయ సాధనతో ముందుకు సాగాలని ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ బీ లావణ్య వేణి అన్నారు. జిల్లాలోని కామవరపుకోటలో పలు సహాయ కార్యక్రమాలు చేపట్టిన వీరమల్ల మధు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ లోగోను జేసీ లావణ్య వేణి ఆవిష్కరణ చేశారు. మదర్ థెరిసా జయంతి రోజున ఏర్పాటు చేయబడిన సహాయ ఫౌండేషన్ కష్టంలో ఉన్న వారిని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ఆమె సూచించారు. దేశం కానీ దేశం వచ్చి సేవా దృక్పథంతో ముందుకు సాగిన మదర్ థెరిసా దేశంలోనే అత్యున్నత పురస్కారాలు పద్మశ్రీ, భారతరత్న, నోబుల్ పీస్ ప్రైస్, జవహర్లాల్ నెహ్రూ అవార్డు వంటి వాటిని పొందారన్నారు. ఇప్పటికే కోవిడ్ సమయం నుంచి పలు సహాయ కార్యక్రమాలు చేసిన మధు అండ్ టీమ్ సభ్యుల సేవలను కొనియాడారు. సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేసి సంస్థను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జేసీ లావణ్య వేణి సూచించారు. సీ వాయిస్ సీఈవో లింగుస్వామి, సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ గౌరవాధ్యక్షులు తమ్మిశెట్టి సత్యనారాయణ, గౌరవ సలహాదారులు టీవీఎస్ రాజు, వీరమల్ల మధు, నీజాపరపు దుర్గాప్రసాద్ మున్నంగి శ్రీనివాస్, గోరికల వెంకటేశ్వరరావు, పండూరు రామ సాయి, వీరమల్ల నితిన్ సాయి, సౌజన్ సాయి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వివేక్‌కు అభినందన

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: పోతవరప్పాడు గ్రామానికి చెందిన మంద ప్రభాకర్, లక్ష్మీ దంపతుల కుమారుడు వివేక్ 529 మార్కులతో ఓపెన్ కేటగిరీలో సీటు సాధించి కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజీలో అడ్మిషన్ పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు చౌటపల్లి సురేష్ కుమార్ అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి-2 ఆనంద్ కుమార్ మాట్లాడుతూ సాధారణ కుటుంబానికి చెందిన వివేక్ మెడికల్ సీట్ సాధించడం అభినందనీయమన్నారు. సీటు సాధించడంలో తల్లిదండ్రుల కృషి ఎంతో ఉందని తెలిపారు. గ్రామంలోని ప్రతి విద్యార్థి వివేక్‌ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. విస్సన్నపేటకు చెందిన కుమార్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత అప్పికట్ల కుమార్ మాట్లాడుతూ ఎంబిబిఎస్ తర్వాత పీజీ కూడా పూర్తి చేసి పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించాలని కోరారు. చుక్కపల్లి విద్యాసంస్థల అధినేత సుధారాణి మాట్లాడుతూ మంచి డాక్టర్‌గా పేరు సంపాదించాలని తెలిపారు. ఎస్టీయూ నాయకులు తాడి నరసింహారావు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంకం వెంకటేశ్వరరావు, మక్కె వేణుగోపాలరావు, ఉప సర్పంచ్ కలపాల శారమ్మ, డాక్టర్ ఆశీర్వాదం, కలపాల కోటేశ్వరరావు, లింగవరపు వాసు, మంద యేసుదాస్, ఇందుపల్లి భీమ్‌సేన్, రవికుమార్, శ్యాంబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగు

విశాలాంధ్ర-టి నరసాపురం: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నవరత్నాల పథకాలతో పేదల జీవితాల్లో వెలుగు నింపారని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తెలిపారు. మండలంలోని మర్రి గూడెం పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రజల అడిగి తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు పూర్తి చేయాలని, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని, వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి పంపు కనెక్షన్ ఏర్పాటు సమస్యలు స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే మండల పరిషత్ నుంచి రూ.10 లక్షలతో స్థానిక సమస్యలు పరిష్కరించా లని అధికారులను ఆదేశించారు. వైసీపీ రైతు విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి మధు, ఎంపీపీ డీ లక్ష్మి వెంకటేశ్వరరావు, వైసీపీ మండల కన్వీనర్ శ్రీను రాజు, పోలవరం నియోజకవర్గం పరిశీలకులు వెజ్జు వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ బుర్ల దివ్య భారతి, మండల యూత్ అధ్యక్షుడు కన్నం సర్వేశ్వరరావు, సర్పంచ్ సోయం బిందు, కురసం నిరీక్షణ రావు, దేవరపల్లి ముత్తయ్య, పిన్నమనేని చక్రవర్తి, బండి సుబ్బారావు పాల్గొన్నారు.

రాష్ట్ర అత్యున్నత పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్మెంట్, వైఎస్సార్ అచీవ్‌మెంట్-2023 అత్యున్నత పురస్కారాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలో భాగంగా ఆయా రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన, కృషి చేసిన వ్యక్తులు, సంస్థల వివరాలను ఈనెల 28వ తేదీలోగా ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపాలని నూజివీడు సబ్ కలెక్టర్, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓలు, జిల్లాలోని అందరు అధికారులకు, అందరు తహశీల్దార్లు, ఎంపీడీఓలను జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి ఆదేశించారు. ప్రజా సేవలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులు, సంస్థలు చేసిన సేవలకు గుర్తింపుగా వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్మెంట్, వైఎస్సార్ అచీవ్మెంట్ అవార్డులతో రాష్ట్ర ప్రభుత్వం సత్కరి స్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పురస్కారాల తరహాలోనే రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ అవార్డు లను అందజేస్తోందన్నారు. కళలు, సామాజికసేవ, పబ్లిక్ అఫైర్స్, సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ, మెడిసిన్, లిటరేచర్ అండ్ ఎడ్యుకేషన్, సివిల్ సర్వీస్, స్పోర్ట్స్ తదితర రంగాల్లో (పైన పేర్కొన్న రంగాలు కాకుండా ఇతర రంగాలు) జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వ్యక్తులు, పైన పేర్కొన్న ఆయా రంగాల్లో గ్రామాల్లో, మురికివాడల్లో పనిచేస్తూ సరైన గుర్తింపు పొందని జిల్లాకు చెందిన వ్యక్తులు, ఎన్జీవోలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, చరిత్రలో పేరుగాంచిన సంస్థలు, సంఘాలు అర్హులుగా జెసి బి.లావణ్య వేణి పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న వ్యక్తులు, సంస్థలు తమ విజయాలు, సేవలు గురించి ఒక పేజీకి మించకుండా సమాచారంతో అందించాలని, వారి ఫోన్ నెంబర్, ఈ-మెయిల్ ఐడీ వంటి వివరాలు పొందు పరచాలని జెసి స్పష్టం చేశారు. నామినేషన్ల పై ఎలాంటి పరిమితిలేనందున పైన పేర్కొన్న రంగాల్లో ఎన్ని ఎంట్రీలైనా నమోదు చేసుకోవచ్చని, నామినేషన్లను ఈ నెల 28వ తేదీ సోమవారం నాటికి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయానికి పంపాలన్నారు.

వీఎస్వీ ప్రసాద్‌కు అంతర్జాతీయ పురస్కారం

విశాలాంధ్ర-తణుకు: ఐఎస్‌వో గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఇటీవల లైఫ్ ఆఫ్ బ్యూటిఫుల్ అనే అంశంపై అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కవితల పోటీలలో లావణ్య పరిమళాలు అను శీర్షికతో పట్టణానికి చెందిన ప్రముఖ కవి వీఎస్వీ ప్రసాద్ రచించిన కవితకు అంతర్జాతీయ స్థాయి అత్యుత్తమ కవితా పురస్కారం లభించింది. ఈ పోటీలలో 410 మంది కవులు పాల్గొనగా టాప్ 20లో విజేతగా నిలిచి అంతర్జాతీయ అత్యుత్తమ కవితా పురస్కారాన్ని ప్రసాద్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల సత్యసాయి జిల్లా (పూర్వపు అనంతపురం జిల్లా) లేపాక్షిలో నిర్వహించిన శతాధిక కవి సమ్మేళనంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులైన డా॥ కత్తిమండ ప్రతాప్ యోగ్యాత పత్రం, జ్ఞాపికలను ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం శతాధిక కవి సమ్మేళన నిర్వాహకులు వడ్డీ సుధాకర్, సి బాలాజీ, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలుచిట్టి లలిత, డి నరేష్, గెడిదం అశోక్, ఎండి జ్ఞాన స్కంద తదితరులు ప్రసాద్‌ను అభినందించారు.

CHANGE OF NAME
I, POTNURI SURESH (NEW NAME), S/O POTNURI NAGESWARA RAO, Previously called POTRUNURI SUREHS (OLD NAME), resident of H.No: 4-14, Munasibu Gari Street, Chinamiram Village, Bhimavaram Mandal, W.G.Dist., A.P., Pin : 534 204 now changed my name from POTRUNURI SUREHS (OLD NAME) to POTNURI SURESH (NEW NAME) Today onwards Use my New Name for all further Transactions.

నూజివీడు కోటపై టీడీపీ జెండా ఎగరాలి: లోకేష్

విశాలాంధ్ర-ముసునూరు: వచ్చే ఎన్నికల్లో నూజివీడు కోటపై టీడీపీ జెండా ఎగరాలని, ముసునూరు మండలాన్ని సుందరవనంగా తీర్చిదిద్దుతానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శనివారం మండలంలోని ముసునూరు మండపం సెంటర్‌వద్ద రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ముసునూరు గ్రామ మహిళలతో పాటు, రైతులతో మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని రైతులు కోరగా టీడీపీ అధికారంలోకి రాగానే పూర్తి చేసి డివిజన్‌లో నాల్గు మండలాలకు సాగు, తాగు నీరు అందిస్తానన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగు నీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేస్తానని చెప్పారు. కొంతమంది రోడ్లు బాగాలేదని అడగ్గా, జగన్ రోడ్డు బాగుచేయడం కాదు, కనీసం గుంతలు కుడా పూడ్చలేడన్నారు. ఇక్కడ ఎంఎల్ఏ తనయుడు తమ అనుచరులతో ఇసుక దందా, భూకబ్జాలు, మట్టి మాఫియా చేస్తూ అక్రమంగా గడిస్తున్నారన్నారు. ఆటో వాళ్లకు సంవత్సరానికి రూ.పదివేలు వేస్తూ, పోలీసులతో ఫొటోలు తీయించి, చలానా రూపంలో వేలల్లో వసూలు చేస్తున్నారన్నారు. తమ్మిలేరు ఇసుక పేదవాడికి అందని ద్రాక్ష వలే వుందని, ట్రాక్టరు ఇసుక రూ.6000 వసూలు చేస్తున్నారని తెలిపారు. నారా లోకేష్ స్పందించి, టీడీపీ అధికారంలోకి రాగానే ట్రాక్టరు ఇసుక రూ.1500 నుండి రూ.2000వరకు ఉండేలా చూస్తానన్నారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పటినుండి బటన్ నొక్కడమే తప్ప అభివృద్ధి లేదన్నారు. నేడు ఆ బటన్ నొక్కే పరిస్థితి కూడా లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం మద్యం దుకాణాలు నిర్వహించడమే కాకుండా, జగన్ తమ సొంత బ్రాండ్‌లతో నాసిరకం మద్యం అధిక ధరలకు అమ్మి జేబులు నింపుకుంటూ, అమాయకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు.

ఖైదీ కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-ఏలూరు: మండవల్లి గ్రామానికి చెందిన తేరా కుమార్ కడప సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తూ మరణించిన దృష్ట్యా న్యాయపరంగా రాష్ట్ర ప్రభుత్వం అతని కుటుంబానికి రూ. 4 లక్షలు మంజూరు చేసింది. తేరా కుమార్ భార్య కూడా మరణించిన దృష్ట్యా లీగల్ హైర్ ప్రకారం అతని ఇద్దరు కుమారులకు ఈ సొమ్మును శనివారం ఏలూరు జేసీ ఛాంబర్ లో తేరా కుమార్ కుమారులకు చెరో రూ.2 లక్షల చెక్కులను వారికి జేసీ బి.లావణ్యవేణి అందజేశారు. డీఆర్వో ఎవిఎస్ఎస్ మూర్తి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది
ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం బాదంపూడి గ్రామానికి చెందిన **మణి తంగెళ్ళ భర్త తంగెళ్ళ సురేష్ (లేటు)** అను నాకు పాస్‌పోర్టు కలదు. పాస్‌పోర్టు నెంబర్ **S2652106.** గల పాస్‌పోర్టును **ది.27-07-2023వ** తేదీన జిరాక్స్ నిమిత్తం ఒరిజి నల్ పాస్ పోర్టును బ్యాగులో పెట్టుకుని బాదంపూడి మా ఇంటి వద్ద నుండి చేబ్రోలు వస్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికిన ఎడల నా అడ్రస్ అందజేయగలరు.
మణి తంగేళ్ళ, భర్త సురేష్ (లేటు),
C/o. కొమ్మిన కృష్ణ, ఎస్ సికాలనీ,
బాదంపూడి గ్రామం, ఉంగుటూరు మండలం,
ఏలూరు జిల్లా - 534411,
సెల్ నెంబర్: 9515248912

నేడు సామూహిక వ్రతాలు

విశాలాంధ్ర-గోకవరం: అనంతరం అన్నవరం దేవస్థానం అధికారులు మాట్లాడుతూ, గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో రథ యాత్ర గ్రామస్తుల సహాయ సహకారాలతో,అత్యంత వైభవంగా నిర్వహించామని, ఆదివారం ఉదయం 7 గంటల నుండి గుమ్మళ్లదొడ్డి సత్యనారాయణ స్వామి వారి కొండపై సామూహిక వ్రతాలు నిర్వహించనున్నామని తెలిపారు. అవకాశం ఉన్న భక్తులంతా ఈ సామూహిక వ్రతాల్లో పాల్గొని, సత్య దేవుని ఆశీస్సులు పొందాలని తెలియజేశారు.

రహదారులపై జాగ్రత్తగా ప్రయాణించాలి

విశాలాంధ్ర-కొయ్యల గూడెం: రహదారులపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ తమ యొక్క వాహనాన్ని జాగ్రత్తగా నడుపుకోవాలని, అతి వేగంగా వాహనాలను నడిపి తమ ప్రాణాలను పోగొట్టుకోవద్దని కొయ్యలగూడెం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జీజే విష్ణువర్ధన్ పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలను నడిపేవారు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ తలలకు హెల్మెట్లను ధరించాలని తెలిపారు. మరీ ముఖ్యంగా యువత ద్విచక్ర వాహనాలపై అతివేగంగా ప్రయాణాలు చేస్తున్నారని వాహనాలు నడిపేటప్పుడు తమ కుటుంబ సభ్యులను కూడా జ్ఞాపకం చేసుకోవాలని, తల్లితండ్రులకు యువత కడుపు కోత మిగిల్చవద్దని పేర్కొన్నారు. లారీలు, బస్సులు నడిపేవారు కూడా తమ వాహనాలను అతివేగంగా ఓవర్టేక్ చేస్తూ ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకోవద్దని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై విష్ణువర్ధన్ పేర్కొన్నారు.

ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-కాళ్ళ: మండలంలోని పెదఅమిరం మెయిన్ పాఠశాలలో కోపల్లె ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పోలవరం ప్రాజెక్ట్, అయోధ్య రామ మందిర సలహాదారు ప్రొఫెసర్ వి.ఎస్ రాజు ప్రోత్సాహంతో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు డాక్టర్.వి.రామకృష్ణంరాజు ప్రారంభించారు. వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుని అభివృద్ధిలోకి రావాలని, అందరూ అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. చదివిన పాఠశాలకు తమవంతుగా ఎంతో కొంత చేయాలనే తాపత్రయంతో హైస్కూల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈ తరగతులు ప్రత్యేక ఉపాధ్యాయుడ్ని నియమించి ప్రతి విద్యార్థి లోని ప్రతిభను మెరుగు పరుస్తామని ఆయన వెల్లడించారు. పుల్లం రాజు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని,మీకు అవసరమైన అన్ని వనరులు కల్పిస్తామని,మీరు క్రమం తప్పకుండ, క్రమశిక్షణతో నేర్చుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు విద్యాసామగ్రి అందించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 కనక రాజు,ఎం.రాం కుమార్ రాజు,కె.బంగార్రాజు,సి.హెచ్.శంకరరావు,వి.రామరాజు, ఎం.విశ్వనాథ రాజు, జి.రామరాజు, సి.ఎచ్.ఫైడియ్య,రిటైర్డ్ ఎం.ఈ.ఓ.సత్యనారాయణ పాల్గొన్నారు.

వ్యాపారస్తులు సహకరించాలి

విశాలాంధ్ర-ఆకివీడు: ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా వ్యాపారస్తులు పార్కింగ్ విషయంలో సహకరించాలని చెత్త రోడ్డుమీద పడవేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోకపోతే జరిమానాల తప్పమని ఆకివీడు నగర పంచాయతీ కమిషనర్ జి కృష్ణమోహన్, ఆకివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కెవివిఎస్ సత్యనారాయణ అన్నారు. శనివారం ఆకివీడు డైలీ మార్కెట్ రోడ్డులోని ఉన్న వ్యాపారస్తులకు సూచనలు ఇస్తూ హెచ్చరికలు జారీ చేశారు వారితోపాటు ఆకివీడు ఎస్సై ఏ ఫణి మోహన్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయండి

విశాలాంధ్ర-పాలకొల్లు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలని వైఎస్సార్సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల గోపి అన్నారు. పాలకొల్లు పట్టణంలో స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాలులో శనివారం సచివాలయ కన్వీనర్లకు ఇన్సూరెన్స్ నమోదు చేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల గోపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు పార్టీకి అందించే సేవలు వెలకట్టలేనివని అన్నారు. బాధ్యతగా పనిచేయాలని కోరారు. ఒకరికొకరు ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా, చక్కటి సమన్వయంతో ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుణ్ణం నాగబాబు, యలమంచిలి మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, పాలకొల్లు మండల కన్వీనర్ మైఖేల్ రాజు, పాలకొల్లు పట్టణ అధ్యక్షుడు చందక సత్తిబాబు, చిలువూరి కుమార దత్తాత్రేయ వర్మ, జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, చిట్టూరి ఏడుకొండలు, జడ్పిటిసి నడపన గోవిందరాజుల నాయుడు, నియోజకవర్గంలోని సచివాలయాల కన్వీనర్లు, వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

'జగన్ సైన్యం ఎవరికీ భయపడదు'

విశాలాంధ్ర- జంగారెడ్డి గూడెం: కర్రలకు కత్తులకు జగనన్న సైన్యం భయపడ దని తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్తుపెట్టుకోవాలని చింతలపూడి ఎమ్మెల్యే స్పష్టం చేశారు. శనివారం స్థానిక డీఎస్పీ కార్యాలయం రోడ్లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆహా క్యాంటీన్‌ను ప్రారంభించడానికి విచ్చేసిన ఆయన మీడియాతో మాట్లా డుతూ అధికారం లేదని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు లోకేష్ నిరాశ, నిస్పృహకులోనై ఏం చేస్తున్నారో తెలియడం లేదని విమర్శించారు.నూజివీడులో ఎమ్మెల్యే ఇంటి వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలు కర్రలతో హడావుడి చేయడం పద్ధతి కాదన్నారు. నారా లోకేష్ వారికి బుద్ధి చెప్పాల్సింది పోయి పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. కర్రలు చూపించి వైసిపి నాయకులను, కార్యకర్తలను బెదిరించడానికి టిడిపి తెలుగు డెకాయిట్ పార్టీ నా లేకా తెలుగు దొమ్మీ పార్టీనా అని ప్రశ్నించారు. జగనన్న సైన్యం తలుచుకుంటే తెలుగుదేశం పార్టీ నాయకులు కనీసం వీధుల్లో కూడా తిరగరన్నారు పాదయాత్ర ప్రశాంతంగా చేసుకోవాలి గానీ కర్రలు చూపించి వైసిపి కార్యకర్తలు రెచ్చగొట్టే విధంగా పాదయాత్ర చేస్తే ఊరుకోబోమన్నారు. తమ నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా పాదయాత్ర చేశారని కానీ ఎప్పుడు ఇలా కర్రలు చూపించి ఎవరిని రెచ్చగొట్టలేదన్నారు.ఇప్పటికైనా ప్రశాంతంగా పాదయాత్ర చేసి ప్రజలను మెప్పిస్తే ఓట్లు వేస్తారని,కర్రలతో బెదిరిస్తే ఓట్లు వెయ్యరని సూచించారు.

నేడు సామూహిక వ్రతాలు

విశాలాంధ్ర-గోకవరం: అనంతరం అన్నవరం దేవస్థానం అధికారులు మాట్లాడుతూ, గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో రథ యాత్ర గ్రామస్తుల సహాయ సహకారాలతో,అత్యంత వైభవంగా నిర్వహించామని, ఆదివారం ఉదయం 7 గంటల నుండి గుమ్మళ్లదొడ్డి సత్యనారాయణ స్వామి వారి కొండపై సామూహిక వ్రతాలు నిర్వహించనున్నామని తెలిపారు. అవకాశం ఉన్న భక్తులంతా ఈ సామూహిక వ్రతాల్లో పాల్గొని, సత్య దేవుని ఆశీస్సులు పొందాలని తెలియజేశారు.

క్లిష్టమైన ప్రాంతాలు గుర్తించాలి: కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: రాబోయే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి ముందస్తుగా జిల్లాలో క్లిష్టమైన ప్రాంతాలను గుర్తించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి లతో కలిసి క్లిష్టమైన పోలింగ్ స్టేషన్లు, ముందస్తు చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో లోక్‌సభ, శాసనసభకు జరిగిన ఎన్నికలలో ఎన్నికల ప్రక్రియ, బూత్ క్యాప్చర్ వంటి ఎన్నికల నేరాల కారణంగా రీపోల్ నిర్వహించిన పోలింగ్ స్టేషన్ల వివరాలు, ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి హింసకు దారితీసిన పోలింగ్ స్టేషన్ల వారీగా ముందస్తుగా నివేదికను సిద్ధం చేయాలన్నారు. గత ఎన్నికల్లో నమోదైన ఎన్నికల నేరాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో నమోదైన ఎన్నికల నేరాలు, ఆయా ప్రాంతాలలో గత ఏడాదిలో నమోదైన తీవ్రమైన క్రిమినల్ నేరాలు, కుల సంఘర్షణలు, మతపరమైన సంఘటనలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలు, నగదు,వస్తువులు స్వాధీనం చేసుకున్న, అడ్డగించబడిన సంఘటనలను పరిగణలోనికి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఖర్చుకు సంబంధించిన సున్నితమైన పాకెట్ల వివరాలు, రీపోలింగ్ వివరాలు, ఏదైనా ఉప ఎన్నిక గత పార్లమెంటరీ, అసెంబ్లీ, స్థానిక ఎన్నికలలో నిషేధ చట్టాలకు సంబంధించిన కేసుల వివరాలు అన్ని పరిశీలించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం నిర్బంధంలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలు, సెక్టార్‌లోని వ్యక్తుల పేర్లు, రాష్ట్ర ఎక్సైజ్ చట్టం కింద నమోదైన కేసుల సంఖ్య, ముఖ్యమైన కేసుల వివరాలు, గత ఒక సంవత్సరంలో ఆయుధాలకు సంబంధించిన సమాచారం, నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాల చట్టాన్ని ఉల్లంఘించే కేసుల వివరాలు, ఎన్నికల సంబంధిత కేసులలో ప్రాంతం యొక్క వారంటీల జాబితా, ఆ ప్రాంతంలోని అలవాటైన నేరస్థుల జాబితా (నేర వివరాలతో). ఏదైనా నిర్దిష్ట ప్రాంతంలో అసాధారణ లా అండ్ ఆర్డర్ పరిస్థితికి సంబంధించిన సమాచారం. వివరాలను పొందుపరిచి నివేదిక రూపొందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు.రవి ప్రకాష్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహాసిల్దార్, ఎలక్షన్స్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తహీనత గర్భిణులను, చిన్నారులను గుర్తించాలి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో అధికారులందరు గ్రామాల బాట పట్టారు. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో జిల్లా, మండల స్థాయి అధికారులు అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు పరిశీలించి రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులు, చిన్నారులు, బాలింతల వివరాలను నమోదు చేసి నివేదిక జిల్లా కలెక్టరు వారికి అందించనున్నారు. ప్రభుత్వం ఉచితంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్న గర్భిణులలో, చిన్నారులలో రక్తహీనత ఉన్న కారణాలు గుర్తించి అనుగుణంగా తగు సహాయక చర్యలు చేపట్టే దిశగా కలెక్టర్ ప్రసన్న కలెక్టర్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిసింది. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలకు, గర్భిణులకు నెలకు వైస్సార్ కిట్టులు ద్వారా 25 గుడ్లు, 5 లీటర్లు పాలు, 2 కిలో రాగి పిండి, 1 కేజీ అటుకులు, 250 గ్రాములు బెల్లం, 250 గ్రాములు పప్పులు, 3 కేజీలు బియ్యం, అర్ధ కేజీ నూనె, 250 చిక్కీ ఉచితంగా అందిస్తుంది, చిన్నారులకు అయితే అదనంగా రెండున్నర కేజీలు బాలామృతం అందిస్తుంది. వీటితో పాటు వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి సేవలందించడం జరుగుతున్నా, వైద్యుల పర్యవేక్షణలో ఉచితంగా వైద్యసేవలు అందించి, స్పెషలిస్ట్ వైద్యుల ఆధ్వర్యంలో కాన్పులు చేయిస్తున్న రక్తహీనతతో బాధపడుతున్న విషయాలు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ దృష్టికి రావడంతో అధికారులను పల్లెబాట పట్టించి రక్తహీనతతో బాధపడుతున్న ప్రతి వ్యక్తిని కలిసి సామజిక ఆర్థిక అంశాలను గుర్తించి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా రెవిన్యూ అధికారి ఏ.వి.ఎన్. ఎస్ మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్, పిడి డీఆర్డీఏ ఆర్.విజయ రాజు, జిల్లా విద్యాశాఖ అధికారి పూలవర్తి శ్యాంసుందర్, జాయింట్ డైరెక్టర్ సాంఘికసంక్షేమ శాఖ జయ ప్రకాష్, ఉద్యానశాఖ డిడి రామ్మోహన్ రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎన్.ఎస్. కృపావరం, వివిధ శాఖాధికారులు, మండల స్థాయి అధికారులు, అంగన్వాడీ కేంద్రాలను, పాఠశాలలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి గర్భిణులు, బాలింతలు, యుక్తవయసు పిల్లలనుంచి వివరాలు సేకరించారు.

మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-ఉంగుటూరు: మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేసిన బండారు నాగరాజును పలువురు అభినందించారు. శనివారం మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఉంగుటూరు మండల నారాయణపురం హెల్త్ సెంటర్ వద్ద తాడేపల్లిగూడెం వైష్ణవి హాస్పిటల్, ఉంగుటూరు మండల ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షులు బండారు నాగరాజు ఆధ్వర్యంలో ఉచిత షుగర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో100 మంది రోగులను డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైసీపీ ఉంగుటూరు మండల అధ్యక్షులు మరడ వెంకట మంగారావు, వైసిపి జిల్లా పంచాయతీ రాజ్ సెల్ అధ్యక్షులు పుప్పాల గోపి, చేబ్రోలు సొసైటీ అధ్యక్షులు యెలి శెట్టి పాపారావు బాబ్జి,నారాయణపురం ఉప సర్పంచ్ అడపా శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ డాక్టర్ బాలకృష్ణ, పీహెచ్సీ డాక్టర్ కలిదిండి వర్మ, నేదూరి గంగాధర్ రావు, మతుకు మల్లి శ్రీధర్, ఉండ్రాజ వరకు భుజంగరావు,తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత వైద్యం అభినందనీయం

విశాలాంధ్ర-పెంటపాడు: పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించడం అభినందనీయమని మాజీ మంత్రి,ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథ రాజు అన్నారు. పెంటపాడు మండలం అలంపురం గ్రామంలో శ్రీ వెంకటరమణ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవనాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ట్రస్ట్ చైర్మన్ కొలను వాడ పెద్ద కృష్ణంరాజు అధ్యక్షత వహించారు. రాజానగరం జిఎస్ఎల్ వైద్య కళాశాల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, డాక్టర్ గోగినేని తరుణ్ ప్రత్యేక అతిధులుగాపాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రంగరాజు మాట్లాడుతూ అల్లంపురం వంటి గ్రామీణ ప్రాంతాల్లో ఈ ఆసుపత్రి ఏర్పాటు చేయడం, ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం గ్రామీణ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ వైద్య సేవలు నిర్వహించడానికి సహకరించిన వైద్యులు, ప్రముఖులు అందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. సుమారు 2000 మందికి ఈ మెగా వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించారు.

తాతా శ్రీనివాస్, తెన్నేటి జగ్జీవన్‌కు సత్కారం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం రూరల్: ద్వారక తిరుమల ట్రస్ట్ బోర్డ్ సభ్యునిగా తాతా శ్రీనివాస్, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కాబడిన తెన్నేటి జగ్జీవన్‌కు స్థానిక హౌసింగ్ బోర్డులో గల తాతా శ్రీనివాస్ గారి స్వగృహంలో మాజీ కౌన్సిలర్,కోట రాంబాబు,మాజీ పట్టణ వైఎస్సార్ సీపీ పట్టణ ఉపా అధ్యక్షుడు గంగుల వెంకటరత్నం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గంగుల వెంకట రత్నం,కోట రాంబాబు,సాధనాలు త్రిమూర్తులు,అర్ముగ్ నాథన్,పులప మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మళ్లీ అధికారంలోకి రావాలి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి జరగాలన్న, మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలన్న తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరలా చంద్రబాబు నాయుడు కొనసాగాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి పేర్కొన్నారు. ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర 2600 కిలోమీటర్లు పూర్తి చేసుకోవడం జరిగిందని, ప్రస్తుతం ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం లో జరుగుతున్న పాదయాత్ర, చింతలపూడి నియోజకవర్గం, పోలవరం నియోజకవర్గాలలో కూడా కొనసాగుతాది, లోకేష్ చేస్తున్న పాదయాత్రకు విశేష స్పందన లభిస్తుందని అన్నారు. వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై అధిక దాడులు జరుగుతున్నాయని, ఈ వైయస్సార్ ప్రభుత్వంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టే నాధుడే లేడని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారికి ప్రభుత్వం ద్వారా ఇచ్చే రుణాలు నిలిపివేయడంతో పేద ప్రజల అభివృద్ధి నిలిచిపోయిందని ఆమె మండిపడ్డారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో మహిళల కే కాకుండా అందరికీ సమానంగా లబ్ధి చేకూరే అవకాశాలు ఉన్నాయని, రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు విజయ కేతనం ఎగరవేస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరల పరిపాలన కొనసాగిస్తారని ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మేఘలాదేవి పేర్కొన్నారు.

ఆహా క్యాంటీన్ ప్రారంభం

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: పేద, బడుగు, బలహీన వర్గాల మహిళలను ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకు వెళ్లేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని చింతలపూడి శాసనసభ్యులు వి.ఆర్.ఎలిజా అన్నారు. శనివారం స్థానిక పాత డిఎస్పీ కార్యాలయం రోడ్ లో ప్రభుత్వ సహకారంతో, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆహా క్యాంటీన్ ను ఎమ్మెల్యే ఎలిజా, మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి లు సంయుక్తంగా ఘనంగా ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్,వైసీపీ పట్టణ అధ్యక్షులు పి.పి.ఎస్.చంద్రరావు,వైసీపీ నాయకులు మేడవరపు విద్యాసాగర్, కౌన్సిలర్‌లు చిటికెల అచ్యుత రామయ్య, లోకవరపు వెంకటేశ్వరరావు, కాసర తులసి రెడ్డి, కంచర్ల గీతా కుమారి, ఉగ్గం దుర్గా ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు, మెప్మా మహిళలు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా థెరిస్సా జయంతి

విశాలాంధ్ర-కైకలూరు: మండల టీడీపీ అధ్యక్షులు పెన్మేత్స త్రినాథ్ రాజు ఆధ్వర్యంలో విశ్వమాత, భారత రత్న మదర్ థెరిస్సా 113 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు,రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి పూల రామచంద్రరావు(రాజీ),రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పైడిమర్రి మాల్యాద్రి, జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పోలవరపు లక్ష్మీ రాణి,మండల తెలుగుమహిళ అధ్యక్షులు గంగుల శ్రీదేవి,పట్టణ టిడిపి అధ్యక్షులు యమ్.డి.జానీ,ప్రధాన కార్యదర్శి ఆచంట వినయ్, కైకలూరు మాజీ సర్పంచ్ తెంటు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కోనసీమలో అన్నీ సాధారణ ప్రసవాలే

విశాలాంధ్ర-అమలాపురం: కోనసీమ జిల్లాలో సాధారణ ప్రసవాలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించేల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా వైద్యాధికారుల ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖల పని తీరుపై సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య శాఖలు పూర్తి సమన్వయంతో మాతా శిశు మరణాలను రేటును తగ్గించి ఆరోగ్య కరమైన సమాజ స్థాపన దిశగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వచ్చి ఫ్యామిలీ డాక్టర్ వంటి ఎన్నో సంస్కరణలను అమలు చేస్తోందన్నారు. సాధారణ ప్రసవాలన్నీ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించాలని, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలలో వీలుకాని పక్షంలో మరియు ఐరిస్కు గర్భిణీల శస్త్ర చికిత్సలు సామాజిక ఆరోగ్య కేంద్రాలు ప్రాంతీయ ఆసుపత్రులులో నిర్వహించాలని సూచించారు. ఎఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు వారి పని చేసే గ్రామాల్లో నివాసం ఉండాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమం, కార్మిక, వైద్య శాఖల సమన్వయంతో టీనేజ్లో బాలికలు గర్భం దాల్చ కుండా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వాటి వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించి సమాజంలో చైతన్యం తీసుకురా వాలని స్పష్టం చేశారు. అనుబంధ పోషకాహారం, వైయస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ సక్రమంగా అమలు చేసి గర్భిణీలు బాలింతలు చిన్నారులలో ఐరన్, రక్తహీనత, పోషకాహార లోపాలను సరిదిద్దాలన్నారు. చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు, పూర్వపు ప్రాథమిక విద్య, ఆటపాటల ద్వారా చిన్నారులలో ఆలోచన శక్తిని పెంపొందించడం, ఆరోగ్య విద్యపై అవగాహన పిల్లలలో కల్పించి పోషకాహార స్థాయిని మెరుగుపరుస్తూ మానసిక స్థాయిని పెంపొందించి, ఎదగడానికి చక్కటి పునాదిని వేస్తూ ప్రాథమిక విద్యను నేర్పడానికి సమయుత్త పరచాల న్నారు ప్రతినెల చిన్నారుల ఎదుగు దలను పరిగణనలో తీసుకుని పిల్లల ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు పౌష్టికాహార లేమితో ఉన్న గర్భిణీలు బాలింతలు చిన్నారులు పాలిట వైయస్సార్ సంపూర్ణ పోషణ ఒక వరంగా మా రిందని సూచించారు. ఉత్పాదక శక్తి గల సమాజాన్ని నిర్మించడానికి తల్లుల పోషణ స్థాయిని మెరుగు పరిచేందుకు టీహెచ్ఆర్ దోహద పడుతుందన్నారు. పిల్లల సౌభాగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మానవ వనరుల స్థాయిని పెంచి ఆరోగ్య కరమైన సమాన స్థాపనకు ఇరు శాఖలు పూర్తి సమన్వయం వహించాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారిని జీవి సత్యవాణి, డిఐఓ శ్రీనివాసరావు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ముమ్మిడివరం: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీహరి సాకేతిక శ్రీ వెంకటేశ్వర స్వామివారిని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కొండవీటి రాంబాబుశర్మ, ఆదిత్య శర్మలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అనంతరం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా ముంగర్లమ్మ జాతర మహోత్సవం

విశాలాంధ్ర-కిర్లంపూడి: కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ ముంగర్లమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవములు ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, గ్రామ యువత ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ ముంగర్లమ్మ తల్లి అమ్మవారిని గ్రామ పుర వీధుల గుండా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో, తీన్మార్ డప్పులతో వివిధ రకాల విచిత్ర వేషాధారణలతో ఊరేగించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామ ప్రజలు సహకరించి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆదివారం అమ్మవారి పండుగను ఎంతో ఘనంగా ఇంటిల్లపాధి జరుపుకుంటామని తెలిపారు. 28వ తేదీ సోమవారం గ్రామ పెద్దలు, ప్రజలు సహాయ, సహకారాలతో భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ ముంగర్లమ్మ అమ్మవారి కృపా కటాక్షాలతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉన్నామని, ఏటా అమ్మవారి దయతో కన్నుల పండుగగా జాతర జరుపుకుంటామని కమిటీ సభ్యులు తెలియజేశారు.

చిల్లంగి ఎంపీటీసీ మృతి తీరని లోటు

విశాలాంధ్ర-కిర్లంపూడి: ప్రజాభిమాని, చిల్లంగి ఎంపిటిసి కాళ్ళ దొంగబాబు మృతి తీరని లోటని పలు రాజకీయ పార్టీల నాయకులు అన్నారు.కాళ్ళ దొంగబాబు ఇటీవల ఆకస్మిక మృతి చెందడంతో శనివారం కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో అభిమానులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కాళ్ళ దొంగబాబు సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో పాటు పలు పార్టీల నాయకులు, ప్రజలు, అభిమానులు పాల్గొని దొంగబాబు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దొంగబాబు కుటుంబ సభ్యులకు తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియచేసారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాళ్ల దొంగబాబు పార్టీలకతీతంగా ప్రజా సేవలో ముందుండి ప్రజాభిమానిగా చుట్టుపక్కల గ్రామాల ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ సంతాప సభలో చిల్లంగి, కిర్లంపూడి, జగపతినగరం మూడు గ్రామాల ప్రజలే కాకుండా జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాల నుండి పార్టీలకతీతంగా పలువురు నాయకులు దొంగబాబు అభిమానులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు సత్యప్రభ పరామర్శ

విశాలాంధ్ర-శంఖవరం: శంఖవరం మండలం మండపం గ్రామంలో ప్రతిపాడు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ వరుపుల సత్యప్రభ రాజా, బుధవారం సాయంత్రం శంఖవరం మండలం మండపం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు ధైర్యంగా ఉండాలని అన్ని విధాల అండగా నిలుస్తామని భరోసా నిచ్చారు. మొదటిగా తెదేపా నాయకులు ఏఎంసీ మాజీ డైరెక్టర్ పోలంచిన్నా ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. రానున్నది తెదేపా ప్రభుత్వమేనని అధైర్య పడకుండా కార్యకర్తలంతా రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గొలగాని రాజ్ కుమార్, పర్వత సురేష్, వెన్నా శివ, బద్ది రామారావు, ఉల్లి వీరభద్రరావు, నక్కా నాగేశ్వరరావు అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదమల్లాపురం రోడ్డు కోసం గిరిజనుల ఆవేదన

విశాలాంధ్ర-శంఖవరం: శంఖవరం నుండి పెదమల్లాపురం మీదగా వేలంగి వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసమయిందని రోడ్డు నిర్మించి ఆదుకోవాలని గిరిజన నాయకులు ప్రకటన విడుదల చేశారు. 22 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తారు రోడ్డు వేశారని ప్రస్తుతం రాళ్లు లేచిపోయి గతుకుల మయంగా అధ్వానంగా తయారైందని తెలిపారు. వైకాపా ప్రభుత్వం మాటల ప్రభుత్వం తప్ప చేతల ప్రభుత్వం కాదన్నారు. వర్షం వచ్చినప్పుడు ఉరుములు మెరుపులకు అర్జున పాల్గొనా అంటారని ఈ రహదారిపై ప్రయాణించేగర్భిణీ మహిళలు ఆసుపత్రికి పోవాలంటే అర్జున పాల్గొనాకు బదులుగా జై జగన్ జై పర్వత అంటున్నారని తెలిపారు. గత తెలుగుదేశం హయాంలో అప్పటి ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు రోడ్డు నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారని 2019 ఎన్నికలు రావడంతో శంఖుస్థాపన అటకెక్కిందన్నారు. మరలా వైకాపా ప్రభుత్వ హయాంలో కాకినాడ ఎంపీ వంగా గీత విశ్వనాథ్, ప్రతివాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ప్రజల సమక్షంలో శంకుస్థాపన చేసినా ఫలితం లేకపోయింది అన్నారు. తక్షణం రోడ్డు నిర్మించాలని జే మసలయ్య, లోతా సుబ్బారావు, కోపూరి చిన్నయ్య, మార్ల దొంగబ్బాయి, జేబీ రాజు, డిమాండ్ చేశారు.

బస్సు, లారీ ఢీ... 31మందికి గాయాలు

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: బస్సు, లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో బస్సులో ప్రయాణించే 31 మందికి గాయాలయ్యాయి. జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు అంబేద్కర్ జిల్లా వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం ఉదయం జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో నుండి బయలుదేరడం జరిగింది. బయ్యనగూడెం,కొయ్యలగూడెం, గ్రామాల మధ్య ఉన్న పులి వాగు వంతెన సమీపానికి వచ్చేసరికి కొయ్యలగూడెం వైపు నుండి జంగారెడ్డిగూడెం వైపు వెళుతున్న లారీ ని, జంగారెడ్డిగూడెం నుండి వాడపల్లి బయలుదేరి వెళుతున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా ఢీకొనడంతో బస్సులో ప్రయాణించే 24 మంది ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రి సిబ్బంది గాయాలు అయిన వారికి ప్రథమ చికిత్స నిర్వహించారు.14 మందికి ప్రథమ చికిత్స నిర్వహించగా వారు వారి ఇళ్లకు వెళ్లిపోవడం జరిగింది. గాయపడిన వారిలో ఒక హృద్రోగ వ్యక్తి, ఒక బాలింత ఉండగా వారిని మెరుగైన వైద్యం కోసం ఏలూరు ప్రభుత్వఏరియా ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా మూడు నెలల చిన్నారిని వారి కుటుంబ సభ్యులు రాజమండ్రిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. మిగిలిన ఏడుగురిని జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రి కి వైద్యం తరలించారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రాణాపాయం లేకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న వారందరూ ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న తాసిల్దార్ పి. నాగమణి వెంటనే కొయ్యలగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు.

ఘనంగా మధర్ థెరిస్సా జయంతి

విశాలాంధ్ర-అన్నవరం: స్థానిక సత్యదేవ డిగ్రీ కళాశాలలో శనివారం మదర్ థేరిస్సా జయంతి వేడుకలు నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ రామ్మోహన్ రావు దెరిస్సా చిత్రపటానికి పూలమాలవేసిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు సేవా గుణమును అంకితభావంతో అలవర్చుకుంటే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్వి రమణ తదితరులు పాల్గొన్నారు.